


శనివారం 1 నవంబర్ 2025 | పేజీలు : 10

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 31:** శివ్వంపేట మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా టూకే రన్ కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్ నుండి పెట్రోల్ బంక్ వరకు నిర్వహించారు, ఈ సంద ర్భంగా ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పియని ఆయన మనందరికీ ఆదర్శమని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు,అదేవిధంగా యువత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు.

మిగతా 2లో

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## మంత్రి దామోదర్ రాజనర్సింహ





## పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని అధికారులను కోరారు

**సంగారెడ్డి , అక్టోబర్ 31 ,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మేలసంగం లోని కాటన్ మిల్ లో కార్పొరేషన్ అఫ్ ఇండియా అద్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలసి ప్రారంభించారు . ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ .. పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులకు కనీస మద్దతు ధర ను కల్పించాలని అధికారులను మంత్రి కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సదాశివ పేట , రాయికోడ్ , నారాయణ ఖేడ్ , జోగిపేట , వాట్పల్లి మండలాల పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని అధికారులు కోరారు . గత వర్షాకాలం (2024-25) లో 3 లక్షల 80 వేల క్వింటాల్ల పత్తిని కోనుగోలు చేసి రైతులకు 280 కోట్ల రూపాయలను చెల్లించామని అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి వివరించారు . పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని మంత్రి అధికారులను ఆదేశించారు . ఈ సందర్బంగా రైతులకు జొన్న విత్తనాలను ఉచితంగా పంపిణి చేశారు .ఈ కార్యక్రమం లో సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ వరుణ్ , జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .










## ఉక్కుమనిషికి ఘన నివాళి.. రన్ ఫర్ యూనిటీ

3లో



## పంటలు నష్టపోయిన రైతులను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటన చేయాలి

**రైతులకు ఎకరాకు 50 వేల రూ నష్టపరిహారం ఇవ్వాలి.**

**సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పెట్టిన నిబంధనలు తొలగించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

మిగతా 2లో

# విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి



**పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్**

**పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**కంకోల్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**సంగారెడ్డి , అక్టోబర్ 31,** ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :- మునిపల్లి మండలం ,కంకల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు విధానాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం పెంచి, శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన పథకం, షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సమస్యలు పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ /మండల ప్రత్యేక అధికారి రామాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన ఎంపీడీవో రమేష్ బాబు ఉద్యోగ విరమణ



కల్హే ర్ 31.అక్టోబర్. ప్రజా జ్యోతి... సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన పలు శాఖలను. పలు రకముల ప్రజలకు సేవలు అందించిన వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులుగాంచిన మంచి అధికారి. డి. రమేష్ బాబు - శ్రీమతి డి. రేణుక ఈరోజు తోటి ఉద్యోగుల మధ్య ఉద్యోగ విరమణ పొందుతున్న డి రమేష్ బాబు మాట్లాడుతూ నా సహచర బృందం నాతోటి ఉద్యోగులు ప్రజలు ప్రజా నాయకులు సహాయ సహకారాలు పూర్తిగా అందించడన. అందించిన ప్రతి ఒక్కరికి నా తరపున ధన్యవాదములు మరియు ఏదైనా పొరపాటు గాని జరిగినించో నన్ను తమ విధేయునుగా భావించి క్షమించ గలరని నీ యొక్క ఆశీర్వాదములు ఎప్పటికీ నాపై ఉండేటట్లు దీవించగలరని తెలపడం జరిగింది. ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన ఉద్యోగులు ప్రజా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు పంచాయతీరాజ్ సెక్రెటరీ బృందం మరియు బృంద నిర్వాహకులు కృష్ణవారి ఉద్యోగ విరమణ పొందుతున్న డి రమేష్ బాబు గారికి సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు..

### జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి



**అందోలు, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి అన్నారు. అందోల్ మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ మాజీ డైరెక్టర్ శేరి వెంకటరెడ్డి, ఆందోల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి దామోదర రాజనరసింహ ఆదేశాల మేరకు గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం వరికి 'ఎ' గ్రేడ్ ధాన్యం రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 గా నిర్ణయించిందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు తెచ్చే దాన్యంలో తాలు లేకుండా చూసుకోవాలని, తేమ శాతం 17 గా ఉండేవిధంగా ఆరబెట్టుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపాల్, మాజీ ఎంపిటిసి బాలయ్య, నాయకులు, వీరన్న, రమేష్ గౌడ్, కృష్ణ, రైతులు అంజయ్య, అంతయ్య, సాయిలు, రాములు తదితర రైతులు, ఐకెపి సిబ్బంది ఆంజనేయులు, రవి, గ్రామైఖ్య సంఘం మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలోభాగస్వాములమవుదాం

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 31:** ఎక్కడైనా మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు జరుగుతే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని డైల్ 100 కు కాల్ చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కర్ణాకర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, వారాల గణేష్,బిస్కుంది అంజయ్య,బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్,భువన గారి శ్రీనివాస్,ప్రజాజ్యోతి రిపోర్టర్ బాసంపల్లి నరసింహ గౌడ్,అరుణ్,రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,షేక్ అలీ, సద్దాం,పోలీస్ శాఖ సిబ్బంది మండల యువ నాయకులు యువత ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




## పంటలు నష్టపోయిన రైతులను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటన చేయాలి

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండలం లో మెంతాన్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్ట పర్యాయం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు సిపిఎం ఆధ్వర్యంలో కొండాపూర్ మండలంలోని తెర్పోల్ గ్రామంలో నష్టపోయిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంతన్ తుఫాను వలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదు లక్షలు ఎకరాల పంట పొలాలు దెబ్బతిన్నాయని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు 25 వేల ఎకరాలలో పంటలు నష్టపోయారని అన్నారు.పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా ప్రస్తుతం వచ్చే పరిస్థితి లేదని అన్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి,వరి, మొక్కజొన్న, ఇతర కూరగాయ పంటలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వర్షం వలన పత్తి ఎకరాకు మూడు, నాలుగు క్వింటాలు కూడా సరిగా వచ్చే పరిస్థితి ప్రస్తుతం లేదని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రం వారు పెట్టిన నిబంధనలు రైతులకు ఇబ్బందులుగా ఉన్నాయని అన్నారు.తక్షణమే వాటిని తొలగించాలని అన్నారు వరి కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి దేశానికి అన్నం పెడుతున్న రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రైవేటు రైస్ మిల్లర్స్ తక్కువ రేటు చెల్లిస్తూ రైతులు మోసం చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ గారు క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులను పంపి పరిశీలన చేసి రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె. రాజయ్య, రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు బి.నరసింహారెడ్డి గ్రామ నాయకులు వెంకటేష్, మధు,రాజు, రైతులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

### -విద్యార్థులతో కలిసి గేట్ మీటింగ్ లో డిమాండ్ చేసిన ఏబీవీపీ నాయకులు

**అందోలు, అక్టోబర్31, (ప్రజాజ్యోతి):** ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వట్టిపల్లి మండల పరిధిలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వట్టిపల్లి మండల్ కన్వీనర్ సాయి కృష్ణ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. అప్పులు తెచ్చి మేము విద్యాసంస్థలను నడపలేమని పరీక్షలు బాయ్



కాట్ చేస్తున్నాయని, మరోపక్క విద్యార్థుల నుంచి పెండింగ్ ఫీజులను బలవంతగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి స్పందన లేకుండా విద్యార్థులను అవమానాలకు గురిచేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా వ్యవహరించిన కారణంగానే విద్యార్థుల ఆగ్రహానికి గురై గద్దె దించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యా వ్యతిరేక విధానాలు అవలంభించిన ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజలు మీకు పగ్గాలు అప్పగించారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో 15 లక్షల మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పైచదువులకు పోవాలంటే సర్టిఫికెట్ల కోసం కళాశాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని కళాశాలలు విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులను వసూళ్లు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున రాస్తారోకో, మంత్రుల ఆఫీసుల ముట్టడి దిష్టిబొమ్మ దగ్ధం వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు సంగమేష్, కిషోర్, సతీష్ కుమార్, సత్యనారాయణ, కార్తీక్, ముక్తానంద్, గోపాలకృష్ణ లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు
## కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

**వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 31** వెల్దుర్తి మండల కేంద్రంలోనిశ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వార్షిక పరీక్షల టైం టేబుల్ ఇవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. 25.2.2026 నుండి 13.3.2026 నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు జనవరిలో ఇంగ్లీష్ ప్రాక్టికల్ , ఎథిక్స్ అండ్ హ్యూమన్, వాల్యూస్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్ష ఉంటుందని, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జనవరిలో ఇంగ్లీష్ ప్రాక్టికల్, ఫిబ్రవరిలో సైన్స్ విద్యార్థులకు బోటనీ, జువాలజీ, ఫిజిక్స్ ,కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'ఐక్యత కొరకు పరుగు' లో తాడ్మన్నూర్ యువత
## ప్రత్యేకంగా అభినందించిన ఎస్సై పాండు



**అందోలు, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** 'ఐక్యత కొరకు పరుగు' లో అందోలు మండల పరిధిలోని తాడ్మన్నూర్ గ్రామానికి చెందిన యువకులు గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. జోగిపేటలో శుక్రవారం నిర్వహించిన ఐదు కిలోమీటర్ల పరుగులో తమ తోటి వారితో కలిసి పాల్గొని, కార్యక్రమాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నాయకులు వీరారెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ శాఖ వారు నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో తాము పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ వారు చేస్తున్న కృషి అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యువకులను ఎస్సై పాండు అభినందిస్తూ.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం, ఉత్సాహవంతమైన రోజును గడపడం కోసం యువకులు ప్రతినిత్యం వ్యాయామం చేయడం అలవర్చుకోవాలన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన నాయకులు



**అల్లాదుర్గం అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండల నూతన ఎంపీడీవో గా చార్జి తీసుకున్న ప్రశాంత్ రెడ్డి ని శుక్రవారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విస్లావత్ గోపాల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పటోళ్ల కృష్ణారెడ్డి, మహమ్మద్ రియాజ్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మార్క రాములు, విస్లావత్ విజయ్ విస్లావత్ విజయ్, నరేష్ వర్మ రఘుపతి, దేవసత్ నెహ్రూ పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ విధానాలు ఆచరణీయం

**అందోలు, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** దేశానికి మొదటి మహిళా ప్రధానిగా పనిచేసిన ఇందిరా గాంధీ విధానాలు నేటికీ ఆచరణీయమని జోగిపేట కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జోగిపేట పట్టణ బాధ్యులు దాకురి వెంకటేశం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి




నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీకి, దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఇందిరా గాంధీ అమర్ హై.. జోహార్ ఇందిరాగాంధీ.. అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. వర్ధంతి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు దాకూరి శంకర్, చిట్టిబాబు, డేవిడ్, దుర్గేష్, చందర్, పడిగే సత్యం, శరత్ బాబు, మాజీ వార్డు సభ్యులు దాకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్, అనిల్, గుర్రం కృష్ణ, యాదగిరి, మైనార్టీ నాయకులు అబ్బాస్, చోటు, సైలాన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మధు, ఖాలేదు, యాదయ్య ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

### జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్



మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 31: పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ సైదొద్దీన్ కి ఘన వీడ్కోలు శుక్రవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో, పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ. సైదొద్దీన్ కి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , సైదొద్దీన్ ని శాలువాతో సత్కరించి, సన్మాన పత్రం మరియు మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, "పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ. సైదొద్దీన్ అందరి మన్ననలను పొందారు. విధి నిర్వర్తనలో నిజాయితీగా, క్రమశిక్షణతో పనిచేయడం ద్వారా సహచరులకు ఆదర్శంగా నిలిచారు అని అభినందించారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం ఒక సేవామార్గం. విధి నిర్వహణలో పగలనక రాత్రనక, పండుగల సమయంలో కూడా కుటుంబ సభ్యులను దూరంగా ఉంచి సమాజ రక్షణ కోసం పనిచేయడం ఒక గొప్ప త్యాగం. పదవీ విరమణ అనేది వృత్తి నుంచి మాత్రమే, కానీ వ్యక్తిత్వం నుంచి కాదు. రిటైర్ అయిన తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ న్నని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ డియస్పి రంగా నాయక్ మరియు ఆర్ ఐ రామకృష్ణ మరియు ఆర్ ఎసై లు భవాని కుమార్ , మహిపాల్ , సుభాష్ , హరీష్ రెడ్డి మరియు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాణాలు రక్షించాలంటే బాయి మూయాల్సిందే
## తాసిల్దార్ కు పలువురు గ్రామస్తుల వినతి



**నారాయణఖేడ్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)** మనూర్ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రధాన రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భావి ప్రమాదకరంగా మారిందని దీన్ని వెంటనే పూడ్చివేయాలని పలు గ్రామస్తులు శుక్రవారం రోజు మనూర్ తాసిల్దార్ విష్ణు సాగర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రమైన మనూరు నుండి మయి కోడ్, రాణాపూర్, తుమ్నూర్, దూదగొండ, బోరంచ, గ్రామాలకు వెళ్లే ప్రధాన బీటీ రోడ్డు పక్కన మానూరు శివారులో ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావిని వెంటనే పూడ్చివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 25న ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన విషయం విధితమే. దీనిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి బావిని పూడ్చివేయాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆర్ ఐ శంకర్ రెడ్డి, దుద గొండ మాజీ సర్పంచ్ రాజు, గ్రామస్తులు బాబన్న, శివాజీ రావు, శేరి సంగన్న, గాండ్ల రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అల్ ఫురా?న్ ఇస్లామిక్ లైబ్రరీ ప్రారంభం అహలే అదీస్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ నయీమ్.

**కల్హే ర్. 31.అక్టోబర్. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గం లోని నారాయణఖేడ్ నియోజకవర్గ పురాతన అల్ ఫురా?న్ ఇస్లామిక్ లైబ్రరీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షహరే జమీయతే ఐలే హదీస్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ నాయీమ్ (ఆసీఫ్) అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో షహరే జమీయతే ఐలే హదీస్ కార్యాలయంతో పాటు అల్ ఫురా?న్ ఇస్లామిక్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లైబ్రరీలో వివిధ ఇస్లామిక్ పుస్తకాలు అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. లైబ్రరీ ప్రతి రోజూ సాయంత్రం 4:30 నుండి 6:30 గంటల వరకు తెరిచి ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, కోశాధికారి మోహిత్, కమిటి ఇతర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా



సంగారెడ్డి, అక్టోబర్ 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధిరాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా , మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ కలాన్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం , నాఫెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు . ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ రైతు సోదరులకు వ్యవసాయ శాఖ నిర్ణయించిన కనీస మద్దతు ధర 5328 రూపాయల ను కల్పించాలనే ప్రధాన లక్ష్యం తో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామన్నారు . అనంతరం , సోయాబిన్ కొనుగోలు కేంద్రం పక్కన ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థులతో మాట్లాడారు . సమస్యల ను అడిగి తెలుసు కున్నారు .ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ వినయ్ , సీనియర్ నేతలు రాంరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు సతీష్, మాజీ అసద్ పటేల్ లు పాల్గొన్నారు.

# దేశ రైతులకు, పేదలకు బ్యాంక్ లను చేరువ చేసిన గొప్ప లీడర్ ఇందిరా గాంధీ

-కులమతాల కు అతీతంగా పేద ప్రజలకు భూములు పంచిన ఘనత ఇందిరా గాంధీది

-బలై పోతానని తెలిసి దేశం కోసం కటినమైన నిర్ణయాలు తీసుకున్న ధైర్యవంతురాలు ఇందిరా గాంధి

ఇందిరా గాంధీ

చేసిన సేవలు మరువలేనివి

-రాష్ట్రానికి, జిల్లాకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం

-రాష్ట్రంలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలు

-ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు

-టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి, అక్టోబర్ 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివి అని, ప్రధానిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గొప్ప నేత అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని ఐదు ముందు గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ చేసిన సేవలు ఎవరు మరువలేరన్నారు . ఆమె దేశ ప్రజల కోసం తూటాలకు బలైన రోజు ఇది అన్నారు.బ్యాంక్ లను ప్రజల బ్యాంక్ గా మార్చింది ఇందిరా గాంధీ అని, రైతులకు, పేదలకు బ్యాంక్ లను చేరువగా చేసింది ఇందిరా గాంధీ అని, బ్యాంక్ లను జాతీయం చేయడం వల్ల నే గ్రామీణ స్థాయిలో బ్యాంక్ ల సేవలు సాధ్యం అయ్యాయి అని కొనియాడారు. ల్యాండ్ సీలింగ్ చట్టం తెచ్చి దేశం లో భూమి లేని పేదలకు భూములు రాష్ట్రానికి, జిల్లాకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం అని, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇందిరాగాంధీ పేరుపై నిర్వహించడం గర్వకారణమన్నారు . నేడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన ప్రభుత్వాన్ని కొనియాడారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూన సంతోష్, మాజీ ఎంపీపీ అంజయ్య, నాయకులు రఘు, కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఇంటి స్థలం లేని పేదలకు ఇందిరమ్మ జాగా లు ఇచ్చిన విషయాన్ని ఇప్పటికీ దేశ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు ఇందిరా గాంధీ చనిపోయిన రోజు దేశం మొత్తం చీకటి అయిపోయింది ఇందిరా గాంధీ హత్య చేయబడ్డ రోజు, సోనియా గాంధీ ఆమె తో పాటు ఉన్నారు.. రక్తపు మడుగులో ఉన్న ఇందిరాగాంధీ గాంధీ పక్కన ఆరోజు సోనియా గాంధీ ఉన్నారు. బలై పోతానని తెలిసి కటినమైన నిర్ణయాలు తీసుకున్న ధైర్యవంతురాలు ఇందిరా గాంధీ సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ల కుటుంబానిధి త్యాగాల చరిత్ర ఆ కుటుంబం త్యాగాలు చేసిన సమయం లో మోడీ, అమిత్ షా, కేసీఆర్ లాంటి వాళ్ళంతా ఎక్కడున్నారు?? ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ల కుటుంబాని ది ఒక చరిత్ర ఆరోజు ప్రతిపక్ష నేతగా ఉన్న వాజ్ పెయి సైతం ఇందిరా గాంధీ గారిని అపరఖాలికగా కొనియాడారు.

# సేంద్రియ సాగుతోనే భవిష్యత్తుకు భద్రత

## పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి , అక్టోబర్ 31 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-సేంద్రీయ సాగు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్.సేంద్రియ పద్ధతిలో పంటల సాగుతోనే భవిష్యత్తుకు భద్రత భద్రత ఉంటుందనిప్రాచీన పంటల సాగు ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.ఝరాసంగం మండలంలోని బిడెకన్నె గ్రామంలో అరణ్య అగ్రికల్చరల్ ఆల్టర్నేటివ్స్%-%లీడ్ నేచురల్ ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృషి సఖి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలంగా, ఆరోగ్యానికి మేలు చేసే పంటల కోసం సేంద్రియ సాగు అత్యంత అవసరం అన్నారు. మన తాతలు సాగు చేసిన సాంప్రదాయ





పంటలను తిరిగి అభివృద్ధి చేసేందుకు కృషి సఖి మహిళలు ముందుండాలి అని పేర్కొన్నారు. ఈనెల 27 నుండి 31 వరకు ఐదు రోజులపాటు జరిగిన ఈ శిక్షణలో నారాయణఖేడ్, రాయకోడ్, జహీరాబాద్ డివిజన్లకు చెందిన మొత్తం 15 మండలాల కృషి సఖి మహిళలు శిక్షణలో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విత్తన పరిరక్షణ, స్థానిక జీవావరణానికి అనుగుణమైన పంటల సాగు వంటి అంశాలపై నిపుణులు కృషి సఖి మహిళలకు అవగాహన కల్పించారు.చివరి రోజున శిక్షణ పూర్తి చేసుకున్న కృషి సఖి మహిళలకు కలెక్టర్ ప్రావీణ్య సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, వ్యవసాయ అధికారి ప్రేమలత, జహీరాబాద్, ఆర్డిఓ దేవుజా,సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, స్థానిక తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మంజుల, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, అరణ్య సీఈఓ పద్మ, నోడల్ ఆఫీసర్ స్నేహా, వివిధ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.